**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.07.2018.**

## బస్సు ఎక్కుతున్న సమయంలో మహిళ మెడలోని నల్లపూసల గొలుసు దొంగిలించిన కేసులో నిందితుడికి నాలుగు నెలలు జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ 2018వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం. 15/2015 సెక్షన్ 379 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, భవానీపురానికి చెందిన కూచేటి రాఘవేంద్ర కుమార స్వామి(25)కు ఈ రోజు అనగా ది.17.07.2018న 3వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయువాడ, విధ్యాదరపురానికి చెందిన అరటికట్ల పార్వతి(42) ది.17.01.2018వ తేది పిల్లలు బట్టలు కొను నిమిత్తం లెనిన్ సెంటర్‌కు వెళ్ళి షాపింగ్ చేసి అప్సరా థియేటర్ బస్సు స్టాపులో విధ్యాదరపురం వెళ్ళు బస్సు ఎక్కుతుండగా పై నిందితుడు అరటికట్ల పార్వతి మెడలోని నల్లపూసల గొలుసును దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ డబ్ల్యూ.ఎ.ఎస్.ఐ శ్రీమతి వర గారు కేసు నమోదు చేయగా, సిసిఎస్ ఎస్.ఐ శ్రీ యమ్.కిషోర్ బాబు గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, భవానీపురానికి చెందిన కూచేటి రాఘవేంద్ర కుమార స్వామి(25)పై కేసు నిరూపించ బడటంతో, 3వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోరు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు, ఈ రోజు అనగా ది.17.07.2018న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---